క్లుప్తంగా

బస్సు సర్వీసు ప్రారంభం

అడ్డగూడూరు : మండలంలోని లక్ష్మీదేవి కాల్వ నుంచి హైదరాబాద్ వరకు ఏర్పాటు చేసిన బస్సు సర్వీస్‌ను గురువారం ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, గూడెపు పాండు, కందారి రమేష్, వల్లంభట్ల రంవీదర్ రావు,సురేష్, మల్లేష్, ముత్తమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉప్పునూతుల వెంకటేశ్ గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, క్లెం రాఘవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, కిసాస్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహా రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, నోముల మమత, సంతోష్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వరి పొలాల పరిశీలన

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని రాధానగర్, పొర్లగడ్డతండా, మర్రిబాయితండాల్లో వరి చేలను జిల్లా వ్యవసాయ అధికారి (డీఏఓ) అనురాధ గురువారం పరిశీలించారు. భూగర్భ జలాలు తగ్గడంతో బోర్లు సరిగా పోయక వరి చేలు ఎండిపోతున్నట్లుగా గుర్తించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వావిలపల్లి, జనగాం గ్రామాల్లోని రైతు వేదికలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట ఏఈఓలు నవీన్, అరుణ, మాజీ సర్పంచ్ సోమ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ల బహూకరణ

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు ఎన్ఆర్ఐ బండారు మయూర్‌రెడ్డి సమకూర్చిన 5కంప్యూటర్లను గురువారం డీఎల్.రెడ్డి, మూర్తిలు ప్రధానోపాధ్యాయురాలు భార్గవికి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోటె సత్తయ్య, శ్రీరాములు, నర్సింగ్‌రావు, వెంకటేశ్వర్‌రావు, రాజేంద్రప్రసాద్, వెంకటయ్య, నర్సింహ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

బీబీనగర్: మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామ పరిధిలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళా కళాశాలకు చెందిన విద్యార్థులు గురువారం రాఘవాపురం, లక్ష్మీదేవిగూడెం గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, కళాశాల ప్రిన్సిపల్ పాండురంగశర్మ, పంచాయితీ కార్యదర్శి కృష్ణవేణి, విజయలక్ష్మి, స్రవంతి, ప్రతిభ, సంతోష తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో గురువారం గోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వలిగొండ : మండలంలోని ముద్దాపురంలోని శ్రీ ధర్మపురి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ స్వామి వారి కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా జక్క రాం రెడ్డి దంపతులు, కోడితాల అశోక్ గుప్తా దంపతులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రామ్ రెడ్డి, నారసింహ రెడ్డి, పద్మా అనంత రెడ్డి, ఉప్పల్ రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీబస్వ లింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం శత ఘటాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు ఏనుగు మహిపాల్‌రెడ్డి ఎమ్మెల్యేను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, క్లెం రాఘవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, మర్రి నర్సింహా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, రమేశ్, మోహన్‌రెడ్డి, బండారు ప్రకాశ్‌రెడ్డి, మమత బస్వారెడ్డి, జంగయ్య పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

చౌటుప్పల్ : ఉపాధిహామీ కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని జైకేసారం గ్రామంలో ఉపాధిహామీ పని ప్రదేశాన్ని గురువారం ఆయన సందర్శించారు. ప్రతివారం ఇవ్వాల్సిన పే స్లిప్‌లు ఆరు వారాలు గడుస్తున్న ఇవ్వకపోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో సైదులు, పల్లె మధుకృష్ణ, బోదాసు వెంకటేశం, యాదయ్య, సాలయ్య, వెంకటయ్య, బాలరాజు, మారయ్య, భాగ్యమ్మ, రాములమ్మ, శోభ, ప్రభావతి, అనూష పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


ఆత్మకూరు(ఎం) : సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


యాదగిరిగుట్ట : రింగ్ రోడ్డులోని దుకాణ సముదాయాలను ప్రారంభిస్తున్న విప్ ఐలయ్య

ఆత్మకూరు(ఎం): గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మండలంలోని మోదుగుకుంట, కొరటికల్, పారుపల్లి, పల్లెపహాడ్, ఉప్పలపహాడ్, కప్రాయపల్లి, కూరెళ్ల, పల్లెర్ల, లింగరాజుపల్లిలో ఈజీఎస్, ఎస్‌డీఎఫ్ పథకం కింద మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించడానికి ప్రభుత్వం అధిక నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఈజీఎస్, ఎస్‌డీఎఫ్ నిధులతో గ్రామాల్లో కావాల్సిన వసతులను పూర్తి చేసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల కులాల వారీగా కార్పొరేషన్లు ప్రకటించడంపై కులాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి కోసం వడ్డీ లేని రుణాలను అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని కప్రాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డి. వెంకన్న, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ, ఎంపీటీసీలు మర్యాల వెంకటేశ్వర్లు, బండ హంసమ్మ, సోలిపురం మల్లారెడ్డి, డీఎల్‌డీఏ మాజీ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, డైరెక్టర్‌లు నోముల వెంకట్‌రెడ్డి, ఎగ్గిరి యాదగిరి, తండ నర్సింహ, ఎంపీడీఓ నిరంజన్, ఏఈ సునిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, నాయకులు జన్నాయికోడె నగేష్, పోతగాని మల్లేశం గౌడ్, బత్తిని ఉప్పలయ్య, సామ శ్రీనువాసరెడ్డి పాల్గొన్నారు.

దశలవారీగా అభివృద్ధి చేస్తా

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణాన్ని, ఆలయాన్ని దశల వారీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్టలో రోడ్డు విస్తరణలో భాగంగా షాప్‌లు, ఇళ్లు కోల్పోయిన వారికి రింగ్ ప్రాంతంలో నూతనంగా నిర్మించి ఇచ్చిన వాణిజ్య సముదాయాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ.. శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులతో వ్యాపార సముదాయాల్లో వ్యాపారస్తులు దినదినాభివృద్ధి చెందాలన్నారు. లబ్ధిదారులకు కేటాయించిన అన్ని దుకాణాలను త్వరలోనే అందజేస్తామన్నారు. ఆలయాభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట


రామన్నపేట : కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో 24మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో మహిళల ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సి.లాల్‌బహదూర్, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీలు వనం హర్షిని, పూస బాలమణి, మడూరి జ్యోతి, గోగు పద్మ, గాదె పారిజాత, తాజా మాజీ సర్పంచ్ ఉప్పు ప్రకాష్, మల్లారెడ్డి, వెంకటరాజిరెడ్డి, ప్రభాకర్, బత్తుల క్రిష్ణగౌడ్, జమీరొద్దిన్, అక్రం, రామచంద్రారెడ్డి, నర్సిరెడ్డి, లక్ష్మన్, కృష్ణ, ప్రసాద్, శేఖర్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, సైదులు, నవీన్, నర్సింహ పాల్గొన్నారు.

చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు : చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహా రెడ్డి అన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించా రు. కార్యక్రమంలో బస్టాండ్ కంట్రోలర్ ర జిత, ఓ.సత్యనాథ్, ఎస్.ఎన్.చారి, మధు, అనిల్, ప్రసాద్, అంజయ్య, వేణు, నాగార్జున్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

మోత్కూరు : మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనర్సింహా రెడ్డి అన్నారు. గురువారం మోత్కూరు మున్సిపల్ పరిధిలో పట్టణ ప్రగతి నిధులు రూ.15 లక్షల వ్యయంతో వివిధ వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, కౌన్సిలర్లు శిరీష, సుజాత, మల్లమ్మ, స్వామి, వెంకన్న పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళన మొదలైంది : ఎమ్మెల్యే


సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మూసీ నది ప్రక్షాళన మొదలైందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పిలాయిపల్లి, జూలూరు, కప్రాయిపల్లి, పెద్దరావులపల్లి, ఇంద్రియాల గ్రామాలలో రూ.50లక్షల జాతీయ ఉపాధిహామీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కీమ్‌లలో మూడు నెలల వ్యవధిలోనే ఐదు గ్యారంటీ స్కీమ్‌లను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రతిపక్ష నేతకు అధికారం కోల్పోయి మూడు నెలలు కాకముందే ఓపికలేకుండా తిరిగి అధికార కాంగ్రెస్ పార్టీలోకి రావాలని చూస్తున్నారని పరోక్షంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. పదవి లేకుండా ప్రతిపక్ష నేతలు ఉండలేకపోతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, ఎంపీటీసీలు బందారపు సుమలత, శంకరమ్మకిష్టయ్య, చిలుక బుచ్చయ్య, తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, పీఆర్ డీఈ గిరిధర్, ఏఈ వెంకటేశ్వర్లు, డీసీసీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్‌రెడ్డి, క్లెం రాఘవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, మర్రి నర్సింహారెడ్డి, సామ మోహన్‌రెడ్డి, నోముల మమత, కాసుల అంజయ్య, జగన్‌రెడ్డి, పడాల సతీష్‌చారి, మక్తాల గోవర్ధన్‌గౌడ్, శ్రీనివాస్, బాలకృష్ణ, సందీప్‌రెడ్డి, తోట బాబు, మల్లారెడ్డి, నర్సిరెడ్డి, బాలరాజు, దయాకర్, లాలయ్య, రమేశ్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి రూరల్ : ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అనంతారం, తాజ్‌పూర్, బస్వాపురం, చందుపట్ల, ముస్త్యాలపల్లి, గౌస్‌నగర్, తుక్కాపురం తదితర గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మలవెంకటస్వామి, జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేశ్ యాదవ్, ఎంపీటీసీ శివానంద్, సామల వెంకటేశం, వెంకటేశం, నానెం కృష్ణా గౌడ్, కొండల్ రెడ్డి, ఆంజనేయులు, నాగయ్య గౌడ్, మచ్చ నర్సింహ, సతీష్ పవన్, మంగ ప్రవీణ్, తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపీఓ అనురాధ, ఆర్‌డబ్ల్యూ ఏఈ ప్రసాద్, ఆర్ఐ భద్రయ్య యాదవ్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం


భువనగిరి టౌన్ : సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు


మోత్కూరు : సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

భువనగిరి టౌన్ : మేరు కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ మేరు సంఘం జిల్లా, పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక జగ్జీవన్ రామ్ చౌరాస్తాలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మెడిశెట్టి శ్రీనివాస్, కొత్తూరి రాజమల్లయ్య, కాటారం బాస్కర్, కొత్త బాస్కర్, కొత్త బాల్‌రాజు, బొడ్డు సత్యనారాయణ, కీర్తి సత్యనారాయణ, మిదిగె మల్లయ్య, మిదిగె కష్ణమూర్తి, కొత్త కష్ణ, నర్సింహ, మల్గోరి నర్సింహ, భాస్కర్, శ్రీనివాస్, రమేష్, శేఖర్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో గొల్లకురుమల సంఘం, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రేగు బాలనర్సయ్య, కల్లెపల్లి శ్రీశైలం, చిన్నం మల్లయ్య, చిన్నం మల్లేష్, యడపల్లి బాలరాజ్ పాల్గొన్నారు.

రామన్నపేట : ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆర్య వైశ్య సంఘం నాయకులు గురువారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు ఉప్పు ఈశ్వరయ్య నాయకులు కొంపల్లి విజయానందం, రామిని రమేష్, తమ్మిశెట్టి సందీప్, కొత్తమాసు నవీన్‌కుమార్, శ్రీనివాస్, కొంపల్లి నర్సయ్య, శీలా నాగభూషణం, ఎచ్చెర్ల శ్రీనివాస్, బెలిదె విజయ్‌కుమార్, ఉప్పు ప్రకాష్, కామిశెట్టి రాధాకిషన్, శివకోటి నాగయ్య, డి.జానకిరాములు, కె.సంతోష్, ఉప్పు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మోత్కూరు అంబేద్కర్ చౌరస్తాలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి జమ్ముల కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు లింగాల జైపాల్‌రెడ్డి, నాయకులు ముప్ప వెంకట్‌రెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, బద్దం నాగార్జున్‌రెడ్డి, పులుసాని వెంకట్‌రెడ్డి, బద్దం రామనర్సింహా రెడ్డి, బద్దం మల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీఎం రేంవత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఉప్పల రమేష్, నాయకులు ఉప్పల సిద్దిలింగం, బెజుగం రాజేశ్వర్, వెంకట్‌లింగం, రాజేశ్వర్, పెంటయ్య, శ్రీకాంత్, వెంకటేశం, నాగభూషణం, శ్రీనివాసులు, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానమన్న ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పి.వీరేశం, సముద్రాల కుమార్, ఐత.వెంటేష్, సత్యం, కృష్ణ, అంజయ్య, శ్రీనివాస్, మల్లేషం, రవి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పద్మశాలీ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు బింగి నర్సింహులు, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షురాలు పాము అనిత, సుధాకర్, చింతకింది రాములు, కందట్ల నిర్మల, నరేందర్, వెంకటేష్, శంకర్, శ్రవణ్, గిరి, యాదగిరి, సంతోష్, సిద్దులు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం


సంస్థాన్‌నారాయణపురం : మాట్లాడుతున్న బూర నర్సయ్యగౌడ్

సంస్థాన్ నారాయణపురం: రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచకొండను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయం అన్నారు. మరో సారి మోదీ ప్రధాని కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్, బచ్చనగోని దేవందర్, రాజు, తంగేళ్ళ సత్తయ్య, వంగరి రఘు, భాస్కర్ నర్సింహ, భిక్షం, కిరణ్, యాదగిరి, శ్రీను, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

రామన్నపేట : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏలూరి శ్యాం అన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యదర్శి తాటిపాముల శివక్రిష్ణ, మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్యలను గురువారం పార్టీ కార్యకర్తలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డోగిపర్తి సుభాస్, యాదయ్య, తాటిపాముల లింగస్వామి, జెల్ల లక్ష్మీనారాయణ, బట్టె రమేష్, చిక్క బాబురావు, పున్న రమేష్ పాల్గొన్నారు.

గుండాల: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బండి యాదగిరి, రొయ్యల రామకృష్ణ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు రావుల మల్లేష్, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, లక్ష్మణ్, విజయ్‌భాస్కర్ రెడ్డి, సోమరాజు, చంద్రశేఖర్, రాజు, నాగయ్య, రేణుక, అంబదాస్, శ్రీకాంత్, మధు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


బీబీనగర్ : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


రామన్నపేట : జనంపల్లి హైస్కూల్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు


అడ్డగూడూరు : చౌల్లగూడెం ప్రాథమిక పాఠశాలలో..

రామన్నపేట : మండలంలోని జనంపల్లి ఉన్నతపాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాసరాజు యాదగిరి ఉపాధ్యాయులు కూరెళ్ల భాస్కరాచారి, జి.వసంత, చిననర్సింహ, రెడ్డిపల్లి శంకర్, తీగల జాన్‌రెడ్డి, జేబున్నిసాబేగం తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలోని చౌల్లగూడెం ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారుద. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా , అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి అలరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.జానయ్య, పీఆర్‌పీ రామయ్య పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని చిన్నరావులపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆల్వా భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పద్మావతి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని రోజ్‌బర్డ్ స్కూల్‌లో గురువారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని ముల్కపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్‌గా తునిగా భాను, డీఈఓ గుండెబోయిన మహేందర్, ఎంఈఓ గుండెబోయిన మల్లికార్జున్ వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలుము గుందాల దేవేంద్ర, కట్టెగొాముల వీణాదేవి, నరేందర్‌రెడ్డి, శ్రీశైలం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జలాధివాసం


కలశ పూజ నిర్వహిస్తున్న పూజారులు

రాజాపేట : మండలంలోని రేణికుంట పరిధిలో గల సంకల్పసిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ఉత్సవాలు గురువారం కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠాపన విగ్రహాలన్నింటికీ జలాధివాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుంబాల ఎల్లారెడ్డి, కూర భద్రినాథ్, సూదిరెడ్డి నాగిరెడ్డి, వట్టం రాఘవేంద్ర, సమ్మెట శ్రీనివాస రావు పాల్గొని పూజలు చేశారు.

భయాందోళన అవసరం లేదు

మోత్కూరు: పట్టణంలో పిల్లల కిడ్నాపర్లు తిరుగుతున్నారనే వార్తలు అవాస్తవమని, ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని మోత్కూరు ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బుధవారం రాత్రి పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో ఇద్దరు పిల్లలు నడుచుకుంటూ వెళ్తుండగా అదే సమయంలో వాహనం వెళ్లడంతో ఆ పిల్లలు తమను కిడ్నాప్ చేయడానికి వచ్చారని తల్లిదండ్రులకు చెప్పారని అన్నారు. దీంతో 100కు డయల్ చేయగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిసర ప్రాంతాల్లో సమగ్ర విచారణ జరిపామని, పిల్లలు భయంతో ఎవరో వ్యక్తులు వచ్చారని చెప్పారని, కిడ్నాపర్లు ఎవరూ రాలేదని ఎస్ఐ స్పష్టం చేశారు.

విద్యార్థులు భయపడకుండా పరీక్షలు రాయాలి


అడ్డగూడూరు: వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

రామన్నపేట : పదవతరగతి విద్యార్థులు భయపడకుండా పరీక్షలు రాయాలని సీఐ ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్ఐ పి.మల్లయ్య అన్నారు. గురువారం సిరిపురం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అంబటి రవీందర్‌రెడ్డి, కూనూరు ముత్తయ్య సమకూర్చిన పరీక్ష సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బడుగు రమేష్, తాజామాజీసర్పంచ్ లక్ష్మీనర్సు, ప్రధానోపా ధ్యాయుడు కుమారస్వామి, దాసిరెడ్డి శ్రవన్‌కుమార్‌రెడ్డి, గోవర్ధనాచారి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

అడ్డగూడూరు : విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయురాలు రహిమున్నిసా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో పరీక్ష కిట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివాజీ,రవికుమార్, భరణికుమార్, రాములు, దామోదర్, ఉషా కళ్యాణి ,శ్వేత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధనకు కృషిచేయాలి

రాజాపేట : విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యసాధనకు కృషిచేయాలని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నెమిల ఉన్నత పాఠశాలకు చెందిన పదవతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భారతి, ప్రసూన, బుగ్గారెడ్డి, శ్రీమతి, హసనొద్దీన్, మల్లేశ తదితరులు పాల్గొన్నారు.

ఆడ పిల్లల తల్లులకు సన్మానం

చౌటుప్పల్ : పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలో గురువారం మహిళా శిశు సంక్షేమ వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యం బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత నెలలో ఆడ పిల్లలకు జన్మనిచ్చిన తల్లులను సన్మానించారు. తల్లులకు చీరలు, బిడ్డలకు ఫ్రాక్ లు అందజేశారు. ఈ సందర్భంగా రామన్నపేట సెక్టార్ ఏసీడీపీఓ సమీరామీర్జాన్ మాట్లాడుతూ అంగన్‌వాడీల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆడపిల్ల ఇంట్లో ఉంటే సాక్షాత్తుగా ఆ ఇంట్లో దేవత ఉన్నట్టేనన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శోభారాణి, మహిళా సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ భార్గవి, ఫైనాన్స్ లిటరసీ మనిషా పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్ష వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ పదార్థాలపై చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ షాహెదాబేగం, సిబ్బంది, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భువనగిరి టౌన్ : తెలంగాణ క్లాస్-4 ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను గురువారం కలెక్టర్ హనుమంతు కె జెండగే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొండపల్లి సురేష్, యాదగిరి, జి.జగన్, కవిత, రాము, సోమయ్య, కిరణ్, సత్యలక్ష్మి, కవిత, బాల్‌నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమికి హద్దు రాళ్ల ఏర్పాటు

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం గ్రామ శివారులోని ప్రభుత్వ భూమికి గురువారం ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో హద్దురాళ్లను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతున్న కారణంగా గ్రామస్తుల ఫిర్యాదు మేరకు భూమిని పరిశీలించి హద్దు రాళ్ల ఏర్పాటు చేసి సూచిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు.

అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి

బీబీనగర్: మండల కేంద్రంలోని లైబ్రసీ కాలనీలో నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చి వేయాలని స్థానిక ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం లిబ్రసీ కాలనీ రెవిన్యూ, పంచాయతీ అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటరెడ్డి, పంచాయితీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, నాయకులు ఉప్పలయ్య, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బహిరంగ క్షమాపణ చెప్పాలి

భువనగిరి టౌన్ : ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ విశారధన్ మహారాజ్‌పై వ్యక్తిగత విమర్శలు చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బహుజన సిద్ధాంతాన్ని సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. ఆయన వెంట ఆ పార్టీ మహేష్, నరేందర్, సీహెచ్ వెంకటేశ్ పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

అడ్డగూడూరు : మండల పరిధిలోని చౌల్లరామారం గ్రామంలో గురువారం ఉపాధిహామీ కూలీలకు ఓటు హక్కుపై ఉపాధి హామీ ఈసీ సుధాకర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అశోక్ , పంచాయతీ కార్యదర్శి కె. వెంకటేష్ పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు భూములు కాపాడాలని వినతి

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలోని వక్ఫ్‌బోర్డు భూములను కాపాడాలని కోరుతూ వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ వేదిక కమిటీ కన్వీనర్ ఎంఎ ఇక్బాల్, జూకంటి పాల్, ఎండీ ఇబ్రహిం, ఎండీ అజ్మత్, ఖలీల్, ఎండి ఇమ్రాన్, అహ్మద్‌పాషా, సలీం, ఉమర్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

ఎండిపోయిన పంటల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను గురువారం సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ జిల్లాలో 60వేల ఎకరాలకు పైగా వరి పంటలు ఎండి 2వేల కోట్ల రూపాయాల పంట నష్టం జరిగిందన్నారు. ఆయన వెంట సీపీఎం మండల కార్యదర్శి భిక్షం, రాములు, పొన్నం రాజమల్లు, భిక్షం, లక్ష్మి, సోమయ్య, వెంకటయ్య ఉన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

బీబీనగర్: మండల కేంద్రంలోని హారికా పాఠశాలలో గురువారం సైన్స్ ఫెయిర్, మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు అందజేత

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామంలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం మాతృదేవోభవ-పితృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కురుమేటి నవీన్, కురుమేటి సాయి, ప్రతినిధులు నరేందర్, గణేష్, లింగమల్లు, ఉప్పలయ్య, రవి, కృష్ణ పాల్గొన్నారు.